క్లుప్తంగా

జానకిరామయ్య సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న రత్నాకర్ కుటుంబసభ్యులు

పుట్టపర్తి టౌన్: సత్యసాయి బాబా సోదరుడు దివంగత జానకిరామయ్య సేవలు మరువలేనవని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తిలోని ఆర్వీ జానకీరామయ్య ఘాట్ వద్ద ఆయన 22వ వర్ధంతి సందర్భంగా ఆర్.జే రత్నాకర్ కుటుంబ సభ్యులు, రత్నాకరం వంశీయులు, అభిమానులు, సత్యసాయి భక్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, వైఎస్సార్ సీపీ జిల్లా అధికారి ప్రతినిధి ఫాటోసాయి, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి, పుడా మాజీ చైర్మన్ కోటా సత్యనారాయణ, లక్ష్మీపతి, చల్లా క్రిష్ణమూర్తి, తోట్ల గంగాధర్, కడప రాజ, సతీష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

చెన్నేకొత్తపల్లి: గుండెపోటు వచ్చినపుడు చేసే సీపీఆర్ (హృదయ శ్వాసకోశ పునరుజ్జీవనం) విధానంపై శుక్రవారం మేడాపురంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీహెచ్‌ఓ రాధ మాట్లాడుతూ...గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చన్నారు. అందువల్ల ప్రజలందరికీ సీపీఆర్ గురించి వివరించాలన్నారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ప్రజలకు డెమో ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఏలు సుజాత, రామాంజనేయులు, ఆశా వర్కర్లు నాగలక్ష్మి, లక్ష్మీదేవితో పాటు ప్రజలు పాల్గొన్నారు.

నైపుణ్యం మెరుగుపరచడమే ‘ఉన్నతి’ లక్ష్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న విద్యార్థులు

ధర్మవరం అర్బన్: విద్యార్థుల్లో నైపుణ్యం మెరుగుపరచడమే ఉన్నతి ఫౌండేషన్ లక్ష్యమని కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌బాబు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్‌లో ఉన్నతి ఫౌండేషన్ నుంచి కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉద్యోగ కల్పనలో భాగంగా నెలరోజుల పాటు అందించిన ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతి, యువకులకు నెలరోజులపాటు నైపుణ్యం మెరుగుపరిచేలా శిక్షణనిచ్చామని తెలిపారు. ఎస్‌పీఓసీ బాలజోషి, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, ఉన్నతి ఫౌండేషన్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేత



మోక్షిత్‌కు నగదు అందిస్తున్న దృశ్యం

నల్లమాడ: ఈ ఏడాది టెన్త్‌లో ప్రతిభచాటిన స్థానిక జెడ్పీహైస్కూల్ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థి కే. మోక్షిత్‌కు రొద్దం నారాయణరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరుపున ఆర్ఎస్ ప్రశాంత్ దేశాయ్ రూ.10 వేలు, టీ. జ్యోత్స్నకు సోమగుట్ట యంగారెడ్డి మెమోరియల్ ట్రస్టు తరపున రూ.6 వేలు, బీ. దేవతేజకు పఠాన్ జబ్బార్ ఖాన్ మెమోరియల్ ట్రస్టు తరుపున రూ.5 వేలు, కే. సంతోష్‌కు చదివే వెంకటనారాయణ తరపున రూ.3 వేలు నగదును ట్రస్టు సభ్యులు, 1991–92 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఎన్ఈ రామాంజినేయులు, పీ. సలాంఖాన్, ఎస్. చంద్రహాసరెడ్డి, సీ. హరిప్రసాద్ అందజేశారు. ఎంఈఓ వేమనారాయణ, హెచ్ఎం జయశంకర, ఉపాధ్యాయులు సురేష్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నేడు ‘కోటి సంతకాల సేకరణ’

పుట్టపర్తి అర్బన్: బొంతలపల్లి, చెర్లోపల్లి, వెంగళమ్మచెరువు, అమగ్గొపాళ్యం, కప్పలబండ, జగరాజుపల్లిలో శనివారం ఉదయం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలియజేశారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు తీవ్ర నష్టం



మైలసముద్రంలో సంతకాలు సేకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



తిరుమలదేవరపల్లిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దుద్దుకుంట, నాయకులు

కొత్తచెరువు: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కోటి సంతకాల సేకరణలో భాగంగా నారేపల్లి, మైలసముద్రం, కేశాపురం, తిరుమలదేవరపల్లి, కొడపగానిపల్లిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు ఉచితంగా వైద్యం అందించాలనే ఉద్దేశంతో 17 కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో 5 ఐదు కళాశాలలను గతంలోనే పూర్తి చేశారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరించడం దారుణమని, వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రజలతో సంతకాలను సేకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఇటీవల కేశాపురం గ్రామానికి చెందిన సత్యనారాయణ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీరాములును పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పెనాల్టీల పెంపు జీఓను రద్దు చేయాలి



ఏఓ వెంకటనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పుట్టపర్తి అర్బన్: ఆటో, ట్రాలీ వాహనాలకు పెనాల్టీ, చలానాల చార్జీలను పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన జో 21ను వెంటనే రద్దు చేయాలని ఆటో, ట్రాలీ వర్కర్స్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కలెక్టరేట్ ఏఓ వెంకటనారాయణకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి బాబా మాట్లాడుతూ రాష్ట్రంలో 6.5 లక్షల ఆటోలు, 2 లక్షల మంది క్యాబ్ డ్రైవర్లు ఉండగా కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవ కింద 2.90 లక్షల మందికి మాత్రమే పథకం అమలు చేసిందన్నారు. సీఐటీయూ నాయకులు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి సన్మానం



కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

ధర్మవరం: ఇటీవల కొత్తగా నియమితులైన రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి చౌడప్ప, ఎస్టీసెల్ జాయింట్ కార్యదర్శి దేవరకొండ రమేష్, వైఎస్సార్‌సీపీ రూరల్ అధ్యక్షుడు కుణుతూరు గోపాల్ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గరుడంపల్లి నారాయణస్వామి, బడన్నపల్లి నరసింహులు, కేశగాళ్ల రంజిత్‌కుమార్, గజ్జల శివ, గుజ్జల బొమ్మన్న, వెంకటరమణస్వామి, దేవరకొండ చంద్రాయుడు, విజయ్‌కుమార్, సాకే వెంకటేష్, దేవరకొండ రాములు, గుజ్జల హనుమంతు, గుజ్జల నాగరాజు, కుళ్లాయప్ప, సుబ్రమణ్యం, పెద్దన్న, నాగార్జున, శ్రీనివాసులు, ముట్ట, సాకే కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



కాటమరాజు(ఫైల్)

తాడిమర్రి: పుల్లంపల్లి సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు..పిన్నదరి గ్రామానికి చెందిన సాకే ఆదినారాయణ కుమారుడు కాటమరాజు(32) బేల్దారి పని ముగించుకుని బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. గ్రామం సమీపంలోకి రాగానే ముందు వెళుతున్న బొలొరో వాహనం మలుపు తీసుకుంటుండగా వెనుకవైపు నుంచి ఢీకొన్నాడు. దీంతో తలకు తీవ్ర గాయమై రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తాడిమర్రిలో జరుగుతున్న రచ్చబండ కార్యక్రమానికి వెళుతూ రోడ్డు ప్రమాదాన్ని చూసి వాహనం ఆపి తన కారులో బాధితున్ని బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. తర్వాత అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేసిన వైద్యులు అర్ధరాత్రి డిశ్చార్జ్ చేశారు. బాధితుడు ఆ రాత్రి బత్తలపల్లిలోని తన సమీప బంధువు ఇంటిలో ఉన్నాడు. శుక్రవారం ఉదయం 9 గంటలకు కడుపు నొప్పి, ఛాతిలో నొప్పి ఉందని బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు అనంతపురం రెఫర్ చేశారు. దీంతో కుటుంబ సభ్యులు అతన్ని ఆటోలో అనంతపురం తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

దోపిడీకే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ





సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హాజరైన వైఎస్సార్ సీపీ శ్రేణులు

చెన్నేకొత్తపల్లి: ‘కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు సిద్ధమైంది. ఈక్రమంలోనే 12 మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు సిద్ధమైంది’ అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్ సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ శుక్రవారం స్థానిక స్థానిక సీఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తన హయాంలో ఒక్క మెడికల్ కళాశాల అయినా తీసుకువచ్చారా... అని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ఉన్నత ఆశయంతో తీసుకువచ్చిన మెడికల్ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు సిద్ధమయ్యారన్నారు. కూటమి సర్కార్ తీరును నిరసిస్తూ వైఎస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు కూడా సంతకం చేసి సర్కార్ తీరును ఎండగట్టాలన్నారు.

అది అదానీ డాటా సెంటర్

చంద్రబాబు తాను విశాఖపట్నంకు గూగుల్ కంపెనీ తెచ్చానని గొప్పలు చెబుతున్నారని, కానీ అది జగన్ హయాంలో చేసుకున్న ఒప్పందం మేరకే ఏర్పాటవుతోందన్నారు. కాకపోతే అప్పుడు దాన్ని అదాని డేటా సెంటర్ అని పిలిచే వారమన్నారు. ఈ విషయాన్ని సదరు గూగుల్ కంపెనీనే వెల్లడించిందన్నారు. అయినా కూటమి నాయకులు అబద్ధాలు చెబుతూ తామేదో ఉద్ధరిస్తున్నట్లు గొప్పలకు పోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చేసింది ఏదైనా ఉందీ అంటే అది నకిలీ మద్యం పారించడమేనన్నారు. సానే రాజారెడ్డి, ఎంపీపీ మజ్జిగ అంజలి, సర్పంచ్ ధనుశ్రీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ డోలా రామచంద్రారెడ్డి, పలువురు వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



ధర్మవరంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న పాత్రికేయులు, నాయకులు



కదిరి ఆర్డీఓకు వినతిపత్రం సమర్పిస్తున్న జర్నలిస్టులు

కదిరి అర్బన్: సాక్షి విలేకరులపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కదిరి ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వెంకట సన్యాసిశర్మకు జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ హైదరాబాదులో సాక్షి దినపత్రిక కార్యాలయంలో ఎడిటర్ ధనుంజయరెడ్డి ఛాంబర్‌కు వెళ్లి పోలీసులు బెదిరింపు ధోరణికి పాల్పడడం తగదన్నారు. సాక్షి కదిరి ఆర్సీ ఇన్ చార్జ్ చెరువు శ్రీనివాసరెడ్డి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ధర్మవరం: కూటమి ప్రభుత్వ ఒత్తిళ్లతో హైదరాబాద్‌లోని సాక్షి ప్రధాన కార్యాలయంలోకి పోలీసులు పదే పదే వెళ్లడం సమంజసం కాదని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కమిటీ నాయకులు చందమూరి నారాయణరెడ్డి, రామయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, మైనార్టీ నాయకులు చాంద్‌బాషా, కౌన్సిలర్ గజ్జల శివ, నాయకులు కత్తె పెద్దన్న, సీనియర్ పాత్రికేయులు షేక్ అమీర్‌బాషా, సాక్షి ఆర్సీ ఇన్‌చార్జ్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద శుక్రవారం పాత్రికేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేసి ఆర్డీఓ కార్యాలయ ఏఓ ఖతిజున్‌కుబ్రాకు వినతిపత్రం అందించారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రాయల్, ఓసీ విద్యార్థి విభాగం పవన్‌రెడ్డి, జీవీఎస్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి దివాకర్‌నాయక్, బత్తలపల్లి చైతన్యరెడ్డి, కిరణ్, రవి, కుణుతూరు దివాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రవీణ్, భార్గవ్, నాగలూరు గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: పత్రికా స్వేచ్ఛను కాపాడాలని స్థానిక ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు శుక్రవారం తహసీల్దార్ జమానుల్లా ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో జరుగుతున్న కల్తీ మద్యంపై వాస్తవ కథనాలను ప్రచురించిన సాక్షి దిన పత్రికకు నోటీసులు ఇవ్వడం విచారణ పేరుతో పోలీసులు హైదరాబాద్‌లోని సాక్షి కార్యాలయానికి పదే పదే వెళ్లి ఎడిటర్ ధనుంజయరెడ్డిపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు.

తలుపుల: సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి, విలేకరులపై పోలీసుల అక్రమ కేసులను నిరసిస్తూ శుక్రవారం ప్రజాసంఘాలు, విలేకరుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఈశ్వరయ్య, ఎల్‌వీ రమణ, విలేకరులు పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: ప్రభుత్వ వైఫల్యాలపై సాక్షిలో కథనాలు ప్రచురించారని పత్రికా కార్యాలయాలపై పోలీసులు దాడి చేయడం ఏమిటని పాత్రికేయులు ప్రశ్నించారు. శుక్రవారం పాత్రికేయులు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు సాక్షిపై వేధింపులు ఆపాలని కోరుతూ తహసీల్దార్ దేవేంద్రనాయక్‌కు వినతిపత్రం అందించారు. ఏపీయూడబ్ల్యూజే మండల ఉపాధ్యక్షులు ఫయాజ్‌ఖాన్, ప్రభాకర్, కార్యదర్శి అబ్దుల్‌ఘని, నాయకులు కోలాబ్రహ్మయ్య, నరసింహులునాయుడు, రమేష్ పాల్గొన్నారు.

తనకల్లు: కల్తీ మద్యంపై కథనాలు రాసినందుకు సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డికి పోలీసులు నోటీసులు అందించడంపై పాత్రికేయులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్ సయ్యద్ షాబుద్దీన్‌కు జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నరసింహులు, నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, విలేకరులు పాల్గొన్నారు.

ఓడీచెరువు: సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి, విలేకరులపై పోలీసులు బనాయించిన అక్రమ కేసులు ఎత్తేయాలని విలేకరులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి



రికార్డులు పరిశీలిస్తున్న డీఈఓ కిష్టప్ప

పుట్టపర్తి అర్బన్: విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని డీఈఓ కిష్టప్ప పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తిలోని గోకులం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, పిల్లల ప్రగతి, మూల్యాంకన పుస్తకాలు, సాధన, మూల్యాంకనం–2కు సంబంధించిన విషయాలను పరిశీలించారు. పిల్లల చేత పాఠ్యపుస్తకాలను చదివించారు. ఎంఈఓ ఖాదర్ వలి, హెచ్ఎం గంగిశెట్టి, ఉపాధ్యాయులు పీవీ రమణారెడ్డి, రామ్మోహన్, కళ్యాణి, ఇందిర తదితరులు ఉన్నారు.

వాలీబాల్ పోటీల్లో దాడితోట విద్యార్థుల ప్రతిభ

తాడిమర్రి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు శుక్రవారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల లెవల్ వాలీబాల్ పోటీల్లో దాడితోట విద్యార్థులు ప్రతిభ చూపారు. మండల లెవల్ అండర్ 17 బాలీబాల్ పోటీల్లో భాగంగా తాడిమర్రి జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ, కునుకుంట్ల, పిన్నదరి, దాడితోట పాఠశాలల జట్లు పాల్గొన్నాయి.



కదిరి అర్బన్: నియోజవవర్గ స్థాయి వాలీబాల్ క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులు

కదిరి అర్బన్: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం ఎస్‌జీఎఫ్ మండల మీట్ గేమ్స్ నిర్వహించారు. వాలీబాల్అండర్ –17 బాయ్స్, అండ్ గర్ల్స్ క్రీడా పోటీలను పాఠశాల హెచ్ఎం వెంకటాచలం, మండల విద్యాధికారులు చెన్నక్రిష్ణ, ఓబుల్‌రెడ్డి ప్రారంభించారు.

నల్లమాడ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాల, బాలికల విభాగాల్లో వాలీబాల్ పోటీలను ఎంఈఓ వేమనారాయణ ప్రారంభించారు. బాలుర విభాగంలో జెడ్పీ ఉన్నత పాఠశాల నల్లమాడ, బాలికల విభాగంలో రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు విజేతలుగా నిలిచారు.

ధర్మవరం రూరల్: క్రీడలతోనే మానసికోల్లాసం వస్తుందని ఎంఈఓ గోపాల్ నాయక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను శుక్రవారం ఎంఈఓలు వెంకటాచలపతి, రమణప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలీబాల్ అండర్ 17 విభాగం బాలుర విభాగంలో ముదిగుబ్బ, బాలికల విభాగంలో కేజీబీవీ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు.

పుట్టపర్తిలో చోరీ

పుట్టపర్తి టౌన్: పట్టణంలోని జానకీరామయ్య కాలనీలో శుక్రవారం చోరీ జరిగింది. కాలనీకి చెందిన గంగన్న కుటుంబ సభ్యులతో కలసి ఊరికి వెళ్లారు. ఇది గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి ఇంటి తలుపులు బద్దలు కొట్టి ఇంట్లో రెండు తులాల బంగారం ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శుక్రవారం పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి



సంతకాలు సేకరిస్తున్న నాయకులు

ధర్మవరం: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రాయల్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎదురుగా శుక్రవారం విద్యార్థినులతో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. తన హయాంలోనే 5 కళాశాలలను పూర్తి చేశారని తెలిపారు. మిగిలిన 12 కళాశాలలు కూడా అందుబాటులోకి వస్తే వేలాది మంది పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేవారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఆయా మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడానికి పూనుకుందన్నారు. ఓసీ విద్యార్థి విభాగం పవన్‌రెడ్డి, జీవీఎస్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి దివాకర్‌నాయక్, బత్తలపల్లి చైతన్యరెడ్డి, కిరణ్, రవి, కుణుతూరు దివాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రవీణ్, భార్గవ్, నాగలూరు గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి



టపాసుల విక్రయదారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ మహేష్

ధర్మవరం అర్బన్ టపాసుల దుకాణదారులు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆర్డీఓ మహేష్ తెలిపారు. పట్టణంలోని క్రీడా మైదానంలో ఏర్పాటు చేస్తున్న టపాసుల దుకాణాలను శుక్రవారం ఆర్డీఓ మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అగ్నిమాపక, విద్యుత్ అధికారులు, మున్సిపల్ అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో టపాసుల విక్రయదారులతో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. తహసీల్దార్ సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండల సమాఖ్య వార్షిక మహాసభ

ఓడీచెరువు: మండల కేంద్రంలోని పల్లవి మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం సమాఖ్య 23వ వార్షిక మహాసభ జరిగింది. ఈసందర్భంగా సమాఖ్య వార్షిక నివేదిక, ఆదాయ వ్యయాలు, సమాఖ్య చేపట్టిన సేవా కార్యక్రమాలు, శిక్షణలు, సాధించిన విజయాలను ఏపీఎం రవీంద్ర వివరించారు. అనంతరం 2025–26 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళికను తెలియజేశారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ముదిగుబ్బ: కొడవండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, బాబు బదిలీపై వెళ్లడంతో శుక్రవారం వారిని కొడవండ్లపల్లి కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సన్మానించారు.

జన సమర్థ్ పోర్టల్‌పై అవగాహన

ముదిగుబ్బ: స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం హేమలత ఆధ్వర్యంలో జన సమర్థ పోర్టల్‌పై ఫీల్డ్ లెవల్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు, కౌన్సిలర్లు మాట్లాడుతూ జన సమర్థ పోర్టల్‌లో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

పెరటి కోళ్ల పెంపకం లాభదాయకం

తనకల్లు: పెరటి కోళ్ల పెంపకం లాభదాయకమని హిపర్ వెటర్నరీ అధికారి దర్శిత అన్నారు. మండలంలోని కొక్కంటి, కొండవెనుకపల్లి, మించలవారికోట , కనసానివారిపల్లి, నారేవాండ్లపల్లి, ముళ్ళోల్లపల్లిలోని పెరటి కోళ్ల పెంపకం షెడ్లను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి వద్దనే షెడ్‌లను వేసుకొని తక్కువ ఖర్చుతో పెరటి కోళ్లను పెంచుకోవడం ద్వారా ఆర్థికంగా మంచి లాభాలను పొందవచ్చన్నారు. హిపర్, నవజీవన సంస్థల సహకారంతో పెరటి కోళ్ల పిల్లలను అందజేస్తున్నట్లు తెలిపారు. నవజీవన్ సంస్థ సిబ్బంది దినేష్‌కుమార్‌రెడ్డి, ఉదయ్‌శేఖర్, బుడిగే బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లిలో శుక్రవారం ఎంపీడీఓ పోలప్ప ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీల్లో పూడికతో పాటు గ్రామంలో చెత్తాచెదారం తొలగించారు. పంచాయతీ రాజ్ జేఈ గురురాజ్‌గుప్తా, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ భాను ప్రకాష్, పారిశుద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

ఓడీచెరువు(అమడగూరు): బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగాదేవి అన్నారు. శుక్రవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బాలల హక్కులు, బాల్య వివాహాల నియంత్రణ, వివిధ చట్టాలను తెలియజేశారు. ప్రాజెక్ట్ అధికారి మేఘన, అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారుల తల్లి దండ్రులు పాల్గొన్నారు .

శ్రీకృష్ణదేవరాయల పాలన అజరామరం



నల్లమాడలో రాయల వర్ధంతిలో పాల్గొన్న నాయకులు


నల్లమాడ: మండల కేంద్రంలో శుక్రవారం బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయల వర్ధంతి నిర్వహించారు. కృష్ణదేవరాయల చిత్ర పటానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. నాయకులు రాయలు పాలన గురించి తెలియజేశారు. నాయకులు మైలే శంకర, రామచంద్ర, మల్లికార్జున , శ్రీరాములు, హరి, ఆర్‌పీ రెడ్డి, పూల వేణుగోపాల్, మణికుమారి, మగ్గం శంకర, ఈశ్వర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: సాయి ఆరామంలో శుక్రవారం బలిజ సంఘం నాయకులు శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. నాయకులు తోట్ల గంగాధర్, దామోదర్, పూల శివప్రసాద్, బొగ్గరం శ్రీనివాసులు, బాలగంగాధర్, అల్లాడి జయరాం,శంకర, ఆంజనేయులు, పద్మావతి,ఉమాదేవి, గంగమ్మ, లక్ష్మీకుమారి, భాగ్యమ్మ, మారుతి, ముత్యాలు పాల్గొన్నారు.

తలుపుల: మండలకేంద్రంలో శ్రీకృష్ణ దేవరాయల వర్ధంతి సందర్భంగా కాపు సంఘం నాయకులు శుక్రవారం రాయుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎద్దుల రాముడు, శంకర, వెంకటరమణప్ప, రమేష్, రామాంజులు, రమేష్‌బాబు, చంద్ర పాల్గొన్నారు.

ముదిగుబ్బ: రాయల వర్ధంతి సందర్భంగా బలిజ సంఘం నాయకులు ముదిగుబ్బలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డేగల వెంకట, జనసే మండల కన్వీనర్ గుర్రం జయచంద్ర, పెనుగోలు ప్రసాద్ పాల్గొన్నారు.


కనకదాసు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



భూమిపూజ చేస్తున్న దృశ్యం

కనగానపల్లి: మండలంలోని తూంచర్ల గ్రామంలో శుక్రవారం కనకదాసు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. స్థానిక కురుబ సంఘం నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధి పక్కన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు నారప్ప, రామన్న, హరి, ముత్యాలు, ఈశ్వరయ్య, నాగభూషణ దుర్గమయ్య, శివయ్య, పెద్దన్న, రామాంజి, రమేష్, వశికేరప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు ప్రింటర్ వితరణ



ప్రింటర్ అందిస్తున్న పూర్వ విద్యార్థులు

చెన్నేకొత్తపల్లి: వెల్దుర్తి ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు శుక్రవారం ప్రింటర్‌ను అందజేశారు. పాఠశాలలో 1995–96 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ఈనెల 4న పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అందరూ కలిసి పాఠశాలకు ప్రింటర్ ఇవ్వాలని తీర్మానించారు. ఈ మేరకు శుక్రవారం ప్రింటర్‌ను పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. పూర్వ విద్యార్థులు కిరణ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కులశేఖర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, కేశప్ప, ఆంజనేయులు, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.